# గెలుపు ఎవరిది?

## కొంపెల్ల గోపాలకృష్ణమూర్తి

కత్తిపీటతో కాకరకాయలు తరుగుతూ, కాటుకకళ్ల కామాక్షి, కమలలోచనుడు కామేశ్వరరావువైపు కొరకొరా చూసింది.

కామేశ్వరరావు వొళ్ళు భగభగా మండింది. వంకీలజుత్తు విరవీకుతూ వయ్యారంగా వదనంమీద పడేటట్లు చేసుకొని, అర్ధాంగి కామాక్షివైపు తిరిగి వాలుకతో వెక్కిరించాడు.

కామాక్షి కోపంపట్టలేక పోయింది. కామేశ్వరరావు అర్ధాంగి దుడుకుతనాన్ని క్షమించలేక పోయాడు.

కోపంతో కామాక్షి కాకరకాయని కసిదీరా రెండుగా కోద్దామని ప్రయత్నించే తొందరలో వేళ్లు రక్తమయం గావించుకొంది.

కామేశ్వరరావు 'బాగా జరిగిం'దంటూ పకపకమనబోయి వికవికా నవ్వేడు.

కామాక్షికళ్లు ఫాలాక్షుని నేత్రాలను గుర్తుకు తెచ్చాయి. అంతలోనే జలజలమని ప్రవహించే సెలయేటిమాదిరి బొటబొటమంటూ కన్నీరుధారలై, అందాలు చిందేటి చిన్నారి మోముపై నృత్యం చేయసాగింది.

కామేశ్వరరావిది గమనించీ గమనించనట్టూరుకున్నా, అతని హృదయంమాత్రం చివుక్కుమంది. తాను అగ్నిసాక్షిగా పెండ్లాడిన కామాక్షి, అందులోనూ, కోరి, వరించి, తరించిపోదామని చేసుకొన్న తనకెనయన తన కామాక్షి, తనవంపులదొంతి, ముద్దులమూట — కామాక్షి వేళ్ళే గాక, నిన్ననే రెండురూపాయలిచ్చి కొన్న కొత్త కత్తిపీట అంచులు 'రక్తపుచేరు'లలో తేలిపోతూంటే చూసి సహించలేక పోయాడు.

కాని, అంతలోనే తనకి నిన్న జరిగిన పరాభవం గుర్తుకొచ్చి, తన జాలినంతా దూదేకినట్లు చెదరగొట్టాడు. కాఫీ గడగడా త్రాగినట్లు జాలినంతా మ్రింగివేశాడు.

అవును! నిజమే!!

ఎంత పెళ్ళామైతేమాత్రం? దానికీ కొన్ని హద్దుపద్దులంటూ ఉన్నాయి. దైవసమానుడైన తనను — భర్తను — అలక్ష్యం చేస్తుందా? దైవాన్నలక్ష్యంచేస్తే దైవకృప, దైవసాన్నిధ్యం ఎట్లా లభిస్తాయి? కామేశ్వరరావు దయార్ద్రహృదయుడు కాబట్టి పెళ్ళానికి దైవకృప, దైవసాన్నిధ్యం లభింపచేయాలనుకున్నాడు నిన్న ఉదయం ఎనిమిది గంటల అరవై నిముషాలవరకూ.

కానయితే, దైవికంగా జరిగిన సంఘటన ఆ అదృష్టాన్ని కొంటె చూపుల కామాక్షికి అందీయలేదు.

కామేశ్వరరావు, కామాక్షిలలో ఎవరూ ఎవరికీ తెలివితేటల్లో తీసిపోరు. ఒకరినొకరు ఎగతాళి చేసుకోవటంలో నేమి, అర్ధం చేసుకోవటంలో నేమి సమానులు. ఒకొక్కప్పుడు కామేశ్వరరావుది పై చేయివతే, కామాక్షి మరో సందర్భంలో భర్తను మించిన తెలివితేటలు ప్రదర్శిస్తుంది.

వారం వారం చదివే పత్రికలలో రచయితలు కల్పించే సంఘటనలు అనేకం వారి జీవితంలో ప్రతిబింబించినాయి. చిలకాగోరింకలు పోరాడినా, కలిసినా లోకానికి చూడముచ్చటే మరి. కామాక్షి కామేశ్వరరావుల తగవులాటలు ఆ చుట్టుపక్కల ఆడపడుచులకి గిలిగింతలు పెట్టయన్నా, యువకుల స్వప్నలోకానికి వారిధి కట్టాయన్నా, ముద్దులొలుకు పూర్వస్మృతులేవైనా ఉంటే, వాటిని విజ్ఞప్తికి తెస్తాయన్నా, ఆశ్చర్యం అతిశయోక్తి ఏమున్నాయి? వీరిద్దరి సరస సల్లాపాలు ముఖ్యంగా పక్కవాటాలోని ముసలమ్మకి ముసిముసి నవ్వులు తెప్పిస్తాయి.

"అరి మీ ఇలు బంగారంకానూ! ఏం సరసాలు, గోపాల్రా? మీరు గత ఏడు జన్మల్లోనూ భార్యాభర్తలై యుంటారు" అనేది అతిప్రేమతో. ముసలమ్మ దీవనలే మహద్భాగ్యంగా యెంచుకొనే కామాక్షి, కామేశ్వరరావులు తమ కొలుబలను నవ్వులతో, కేరింతలలో ముగించి 'అవ్వ' కు బహుమతిగా ఒక అరకప్పు కాఫీ నివ్వజూపితే ఆవిడ నిరాకరించి, కామాక్షి చెవుల్లో యేదో గొణిగింది. కామేశ్వరరావది వినాలనుకున్నా, ముసలమ్మ మహోగ్ర చూపులకి జడిసిపోయి గదిలో కుర్చీలో చతికిలబడి నిమ్మళంగా కూర్చుంటాడు.

"గత" రోజు ఉదయాన్ని తెచ్చి "అంతర్హితం" రోజు రాత్రి కామేశ్వరరావు కామాక్షిని వెక్కిరించాడు.

"నిన్ను కట్టుకున్నందుకు నన్ను నేను 'వెధవా' అని తిట్టుకోవాలి. కాకపోతే పదమూడు మాసాల పన్నెండురోజులనుంచీ సంసారం సాగిస్తున్న భార్యగారికి కూరలో ఎంత ఉప్పువేయాలో తెలీదూ? సరిగా వంటనైనా చేయటం చేతకాని లలనామణిని నా మెడకి ఉరిలా కట్టేడా మతి నాన్నగారు"

తన సంగతేసరే గాక! తన తండ్రినంటే తానూరుకోగలదా కామాక్షి! దెబ్బకు దెబ్బ తీయాలనుకొంది. లేకపోతే ప్రతిరోజూ తన తండ్రిని తన భర్తతూలనాడటంతోను, తన చెవులలో విని, తట్టుకోలేదు.

"నెలతిరిగే సరికి ఉఫ్ ఉఫ్ మంటూ ఊదే సిగరెట్టుకి ఉన్నదానిలో పదిరూపాయల ఎనభైయారు నయాపైసలు తగలేస్తే, ఆ కోటికి రుచేమి తెలుస్తుంది? ఈవాళ సిగరెట్టు దమ్ము సరిగాపడలేదేమో! అందుచే శ్రీవారి కోపతాపాలు నవరసభరితంగా తయారుచేసిన వంటకాలమీద, ఆ వంటకాలు తయారుచేసిన ఆ రూపవతిమీద ప్రసరించేయి"

ఈ విధంగా బడబడా, గడగడా నుక్కలు పుట్రాడు పాతాళనొప్పచెప్పినట్లుగా ధారాళంగా మాట్లాడిన కామాక్షి పలుకుల నాలకించినవాడై కామేశ్వరరావు విస్మయమొంది, మొందనట్లుగా ముఖం మరింత కోపాగ్నిని వెదజల్లేలా మార్చి ఒక్కకేక వేశాడు.

పండిత డి గోపాలాచార్యులవారి
జీవామృతం

ఆరోగ్యానికి
బలానికి
ఆయుర్వేదాశ్రమం (ప్రైవేట్) లిమిటెడ్, మదరాసు-17

# ★ గెలుపు ఎవరిది? ★

"నో యమయ్యా! నా డబ్బు, నేను కష్టించి, చెమటోడ్చుకొని, జేబురుమాలుతో తుడుచుకొని, సంపాదించిన డబ్బును, నా యిష్టం వచ్చినట్లుగా 'తగలేసుకొనే' 'హక్కు' నాకు జన్మతోనే సంక్రమించింది. మధ్య నువ్వెవరునన్ను ప్రశ్నించటానికి?"

"ఓ యబ్బో! కోతలెన్నైనా కోయవచ్చు. చేసుకోబోయేముందు కాబోయే మామగారిదగ్గర ఏడు వేల ఏడువందల డెబ్బై యేడు రూపాయలు కట్నరూపంగా పుచ్చుకొన్నదేగాక, వియ్యపురాలు లాంఛనాలనీ, బంధుమిత్రులకు కాఫీ, ఉపాహారాలని, భాజా భజంత్రీ ఖర్చులనీ, వగైరా వగైరాలకీ మరో మూడు వేల మూడు వందలు ఖర్చు చేయించి, అప్పుడుచ్చుకొన్న డబ్బుఅంతా 'బ్యాంకు'లో దాచబెట్టి, ఇంకా యేమిటేమిటో మాట్లాడుతున్నారు! వెనక్కి తిరిగి చూస్తే మన "ఘనకార్యం" తెలుస్తుంది" ఇది కామాక్షి ఉవాచ.

ఈ కామాక్షి మాటలు కామేశ్వరరావు హృదయంలో "ఆరనిచిచ్చు"ను రేపెట్టిపోయి, శూలంలా గుచ్చుకొంది.

"ఇదిగో! ఆఖరిసారిగా చెపుతున్నాను. ఇష్టంవచ్చినట్లు మాట్లాడేటంటే నేనూరుకొనేది లేదు. నేనూరక పుచ్చుకున్నానా? జీవితాంతం ఒక ఆడదాన్ని ఏలుకోవటమంటే కేవలం పెళ్ళినాటి కట్నమే సరిపోతుందా? పిల్లా పీచూ పుటిన తర్వాత తెలుస్తాయ్ అమ్మాయిగారి తిప్పలన్నీ!"

ఇలా సంఘర్షణ రెచ్చిపోయి, చివరికి విడాకుల సమస్యవరకూ వచ్చింది. వచ్చిందే గానీ, ఆచరణలోకి రాలేదు. కథల్లో చెప్పబడేరీతిగా కామాక్షి పుట్టింటికి ప్రయాణమై మానివేయటం, మరికొన్ని గంటలనంతరం కామేశ్వరరావు హృదయం కరిగి ద్రవించి కామాక్షిని "క్షమించు కామా!" అనటం ఇత్యాదులు నిర్విఘ్నంగా జరిగిపోయేయి! కానైతే కామాక్షికి తృప్తికలగలేదని చెప్పాలి. తనను, తన తండ్రిని మలకన చేయటం, మాటిమాటికి అవాకులూ చెవాకులూ ప్రేలటం ఆమెకి శాంతి కలగజేయలేదు. ఏమైనా ఆనాటి యుద్ధంలో కామేశ్వరరావుదే విజయం.

భార్యాభర్తల ఈ జగడం ఎక్కడ మితిమీరి పోతుందోనని ప్రక్క వాటాలోని ముసలమ్మ ఆదుర్దాపడింది. తగూలాట సంధివరకూ వచ్చినా అన్యోన్య వైరభావం ఎక్కడ ప్రజ్వలిస్తుందోనని ఆమె భయపడింది. ఎలాగైనా ఇద్దర్నీ తిరిగి కలపాలనుకొంది. మరునాడు ఉదయం కామాక్షి తొందరగా లేవలేదు. గట్టిగా కేక లేస్తే ఎక్కడ భార్యతిరగబడి సమాధానం చెపుందోనని భయపడాడు కామేశ్వరావు. అయితే కాఫీవేళకూడా మించిపోతోంది. గతరాత్రి సంఘటనవల్ల పాపం కామాక్షి అలసిపోయిందేమో ననుకొని, వేళదాటి పోతూండటం వల్ల ఇంట్లోవున్న వస్తువుల్ని గట్టిగా తన్ని శబ్దం చేయసాగాడు.

అయినా కామాక్షి లేవలేదు.

కామేశ్వరరావు కోపం మిన్నుముట్టిపోయింది.

అయినా శాంతించుకొని ఎవరితోనో మాట్లాడుతున్నట్టు గట్టిగాఅరవడం ప్రారంభించాడు. అయినా కామాక్షి లేచే జాడలేవీ కానరాలేదు. కోపంపట్టలేక, కుర్చీని తల్లక్రిందుచేసి, కామేశ్వరరావు నడిచచిగా 'వీరవరావా భోజన ఫలహారశాల'కి చకచకా నడిచిపోయేడు.

ఇదంతా నిద్ర పోతుండానే, పోతూన్నట్లు నటిస్తూన్న కామాక్షి గమనిస్తూనే ఉంది. గతరాత్రి తనకి జరిగిన పరాభవం గుర్తుకొచ్చి, భర్తకి 'తగిన శాస్తి' చేయాలనుకొంది. 'ఆయన' ఓర్పు ఏమాత్రం ఉందో గమనిద్దామని నిద్రలానే దొంగ ముసుగు కప్పుకొంది.

కామేశ్వరరావు వెళ్ళిన కొన్ని నిముషాల నంతరం కామాక్షి, అప్పుడే లేచినదానిలా ఆవలించి, వొళ్ళు విరుచుకొని, దంతధావనాది కాలోచిత కృత్యాల నతిదిగ్విజయంగా నెరవేర్చేటప్పటికి గడియారం చిన్నముల్లు తొమ్మిదంకెనూ, పెద్దముల్లు ఆరంకెనూ కౌగలించుకున్నాయి. అంతలోనే పెరట్లోకివచ్చిన ముసలమ్మ:

"ఏమిటే కామాక్షీ! రాత్రి అంత రభస జరిగింది?" అంటూ తిష్ట వేసింది.

"ఏం లేదు బామ్మగారూ! నేనుచేసిన కూరలో నట ఆయనగారికి ఉప్పు ఎక్కువైందట! అందుకనే నా మీద ధాం ధూంలు" అన్నది కామాక్షి.

"వుర్రా వెర్రో అన్నాడనుకో! నీవైనా ఊరుకో వద్దటే! నువ్వు మరీను. నువ్వు వెయ్యి చెప్పు, లక్ష చెప్పు, మీ ఆయనకి నీ వంతమాత్రం తీసిపోవు. ఇంకా రెండాకు లెక్కువే జదివే వేమో తెలివి తేటల్లో..."

"............"

"అయినా ఆడవాళ్ళం.. మనం సర్దుకుపోకపోతే రజోగుణ ప్రధానుడైన పురుషునిలాభ మేముంది!" అంది ముసలమ్మ భగవద్గీతను గుర్తుకు తెస్తూ.

"ఇంతకీ నాదే నా తప్పంతా! మీరు కూడా అలా అంటే......" "అది కాదే పిచ్చిపిల్లా......సరసానికైనా, విరహానికైనా, కోపానికైనా, తాపానికైనా కొన్ని నిబంధనలూ, ఆచరించవలసిన విధానాలూ ఉన్నాయి" అంది ముసలమ్మ గతం మదిలో ఒకసారి మెదలగానే.

ఏమిటండీ నిబంధనలూ, చట్టుబండలూనూ" అంది కామాక్షి విసుగ్గా.

"అలారా దారికి! చెప్తానువిను," అంటూ ముసలమ్మ కామాక్షి చెవుల్లో ఏదో గొణిగింది ఒక నిముషంసేపు.

"అది భర్తమీద కసి దీర్చుకోవటమంటే. అంతేగానీ, అతనిలో సమానంగా ఆడదానివి కేక లేయగలవటే?"

"అబ్బ! నాకు సిగ్గేస్తుందండీ మీరు చెప్పినట్లు చేయడానికి" అంది బింగమాలితో కామాక్షి.

"లేకపోతే ఎవరు గెలిచేరో తెలుసుకొనేదెలా? ఈ దెబ్బతో చూడు అబ్బాయి మళ్ళీ నిన్నెప్పుడైనా మాటలంటాడేమో?" అని ముసలమ్మబామ్మ వెళ్ళిపోగానే కామాక్షి ఇల్లంతా కలకలలాడేటట్లు తీర్చి దిద్దింది. 'ఆయన' విసిరేసిన సామాన్లు యథాస్థానంలో పెట్టి, చక్కగా వంటచేసి, అందాలొలికే తన మోమును లక్స్ టాయిలెట్ అనే సబ్బుతో మరింత తోమి, తరువాత కాటుకార పొడవు తగినంతగా దట్టించి, తదియనాడు చంద్రవంకను తలదన్నే సన్నని, చిన్న ఎఱ్ఱ తిలకాన్ని అందంగా నుదుటపెట్టుకొని, చక్కటి చీర వగైరాలను ధరించి "ఇంటికి దీపం ఇల్లాలే" అనే సూక్తిని గుర్తుకు తెచ్చేలా ముస్తాబైంది.

కామేశ్వరరావు కాలేకడుపులో మధ్యాహ్నం రెండు గంటలకింటికి చేరేసరికి కామాక్షి సర్వాభరణభూషితయై, రతికి అతి


మీరు మలబార్ గ్లోరీ టాయిలెట్ సబ్బును ఎన్నుకొన్నది చాల మంచిపని.




ది వెజిటబుల్ సోప్ వర్క్సు,
కోళికోడ్. 1.

ఆ ఏ మనోరంజనమై, కిలకిల నవ్వుతూ, గాజులతో గలగల ధ్వనిచేస్తూ, గుమ్మముందు నిలచి ప్రాణనాథు నాహ్వానించే సరికి కామాక్షి భర్త కామేశ్వర్రావు అమాంతం 'ఇది కలయా, వైష్ణవ మాయయా" అనే స్థితిలో పడిపోయేడు.

"రాండీ లోపలికి! అలా చూస్తారేం! మిమ్మల్నే!"అని అమృత ధార లొలికించే అరాంగి పలుకులకి సమ్మోహితుడై ఇంటి లోకి జొరబడ్డాడు.

"ఈమె నా భార్య అందాల కామాక్షి యేనా! గత రాత్రి అపరకాళికా స్వరూపిణియై, నేటి ఉదయం ఎనిమిది గంటల ముప్పది నిముషములవరకూ మేల్కొంచని తన భార్య కామాక్షియేనా!" అని తర్కవితర్కాలలోపడి, సంబాళించుకొని, మంత్రముగుడై వంటింటిలో విస్తరిముందు కూర్చొన్నాడు.

"కాళ్ళు కడుక్కోలేదు. మళ్ళా శుభ్రా లంటారు" అంది కామాక్షి!

"అవునవును. మరిచిపోయే"నని తుమార్పణ చెప్పుకొనివచ్చి కూర్చొని, తృప్తిదీరా భోజనంచేసి 'ఆమె' అందించిన 'చిలకల'ను నోటిలోనున్న పండ్లక్రింద పడవేసుకొని, ముసిముసి నవ్వులు నవ్వుతూ 'ఏమిటివింత' అన్నటు కామాక్షి వంకదృష్టి సారించాడు.

కామాక్షి బదులు చెప్పక భర్త పక్క నిలబడింది.

"అలా కూర్చో" అంటూ బలవంతాన ఆమెను ప్రక్కనున్న కుర్చీలో కూర్చోబెడుతూ:

"ఏమిటి కథ?" అన్నాడు.

"ఏమీ లేదండీ! అంది కామాక్షి!

"అలా కాదు ఏదో ఉండి వుండాలి. ఫరవాలేదు చెప్పు. నేను నీ 'ఆయన' నేగా" అని కామేశ్వర్రావనగానే కామాక్షి తనమొఖాన్ని అదో 'సీరియస్'గా పెట్టి.

"ఎందుకు లెండి! మీ కంతా వేళాకోళమే" అంది.

"సరిసరి! వేళాకోళాలే! ఎప్పుడు, ఎక్కడ, ఎవరితో ఎట్లా ఏమి మాట్లాడాలో అప్పుడు అక్కడవారితో అట్లా మాట్లాడాలి నీలోనైనా అంతే. ఆ!" అన్నాడు తన వాక్చాతుర్యానికి తానే ఆశ్చర్యపోతూయి.

"మీరు నా మీద కేక వేస్తారు గానీ, ప్రక్కవాటా ముసలమ్మ ఎన్ని కూతలు కూసినా ఊరుకుంటారు. కూరలో కొంచెం ఉప్పు తక్కువైతే అది ప్రమాద వశాత్తూ జరిగింది. దానికి మీ రెంతో రెచ్చిపోయేరు మరి ఆ ముసలమ్మ అసహ్యమైన కూతలూ, ఇంటా బయటా కూస్తోంటే అవి మీ చెవిని బడలేదా? లేక బడీబడనట్టు నటిస్తున్నారా" అని నూటిగానూ, ఘాటుగానూ కూడా ప్రశ్నించింది కామేశ్వర్రావు పెళ్ళామైన కామాక్షి,

"ఏమిటి నువ్వు మాట్లాడేది? నా కేమీ అర్థం కావటం లేదు. నీ గురించి పక్కవాటా ముసలమ్మ కూస్తోందా? ఏమని?"

"అబ్బ! ఏమీ తెలీనట్టు?"

"నమ్ము. చంపక చెప్పు ఏమందో తక్షణం వెళ్ళి..."

"చెప్పమంటారా?"

"అబ్బబ్బ. చెప్పు"

"చెప్పేస్తున్నానండోయ్. తర్వాత విచారిస్తే లాభం లేదు"

"ఏమీ విచారించను. నేను చాలా ధైర్యవంతుణ్ణి" అన్నాడు కామేశ్వర్రావు తన విశాలమైన వక్షాన్ని కామాక్షికి చూపుతూ.

"మరే!...మరే! ఆ పక్కవాటా ముసలమ్మంది... ఏమమ్మా కామాక్షీ! పెళ్ళయి పదమూడు మాసాల పదమూడు రోజులైంది కదా! మరి నీ కడుపున ఇప్పటివరకూ ఒక్క కాయైనా కాయలేదే యమ్మా మరీ విడూరంగావుంది. చూశారా ఆవిడ దుడుకుతనం?" కామేశ్వర్రావు కొయ్యబారిపోయేడు. చెప్పండి గెలుపు ఎవరిది? ★

